# 28th ASEAN Regional Forum Ministerial Meeting

August 06, 2021

# 28వ ఆసియాన్ ప్రాంతీయ ఫోరమ్ మంత్రివర్గ సమావేశం

ఆగస్ట్ 06, 2021

28వ ఆసియాన్ ప్రాంతీయ ఫోరమ్ (ఏఆర్ఎఫ్) విదేశీ మంత్రుల సమావేశం 2021 ఆగస్ట్ 6న వర్చువల్‌గా జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్ సారథ్యం వహించారు.

బ్రూనై దారుస్సలాం అధ్యక్షత (ఛైర్మన్‌షిప్)న ఈ సమావేశం జరిగింది. అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలతో పాటు ఏఆర్ఎఫ్ భవిష్యత్తు గమనంపై ఏఆర్ఎఫ్ సభ్య దేశాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతం, ఉగ్రవాద ముప్పు, సముద్ర (మారిటైమ్) రంగ చట్టాలపై ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ (అన్‌క్లోస్) యొక్క ప్రాధాన్యం అలాగే సైబర్ భద్రతలపై భారత్ దృష్టికోణాలను డా. సింగ్ తెలియజేశారు.

యువత, శాంతి మరియు భద్రత (వైపీఎస్) అజెండాను ప్రోత్సహించడంపై సంయుక్త ప్రకటనను ఏఆర్ఎఫ్ మంత్రులు ఆమోదించారు.

సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధం, ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ సాంకేతికతలు (ఐసీటీలు), విపత్తు సహాయం వంటి వాటిపై ఏఆర్ఎఫ్ కార్యకలాపాలు మరియు చర్యల్లో భారత్ చురుగ్గా పాలుపంచుకుంటోంది. 2021లో అన్‌క్లోస్‌ను అమలు చేయడానికి సంబంధించి నిర్వహించిన ఏఆర్ఎఫ్ వర్క్‌షాప్‌కు భారత్ సహ సారథ్యం వహించింది. 2021-22 కాలంలో సముద్ర భద్రత మరియు ప్రవర్తనా నియమావళిపై ఏఆర్ఎఫ్ ఇంటర్ సెషనల్ సమావేశానికి భారత్ సహ సారథ్యం వహించనుంది. అలాగే అంతర్జాతీయ నౌకాయాన మరియు పోర్టు సదుపాయాల భద్రతా కోడ్ (ఐఎస్‌పీఎస్ కోడ్)పై వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.